No. of Printed Pages : 7

# 3302

Register Number

6000181

# Language – Part I – TELUGU – Paper I

## (Old Poetry, Modern Poetry, Grammar, Prosody and Poetics)

Time Allowed : 3 Hours ] [ Maximum Marks : 100

గమనిక : (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే గది విచారకునికి తెలియజేయుము.

(2) వ్రాయుటానికి నలుపు లేక నీలి ఇంకు ఉపయోగించండి.

గమనిక : జవాబులు వివరముగను, సూచించిన విధముగను, స్పష్టముగను, సరళముగను వ్రాయవలెను.

I. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని **నాల్గింటికి ఐదు** పంక్తులలో జవాబులు వ్రాయుము : 4x2=8

1. కృష్ణుని వద్ద సాత్యతి ఎట్టి వరము కోరెను ?
2. హృదయం ఒకటైతే లోకమంతా ఒకటి–ఎట్లు ?
3. రాజు ఎలాంటి నీతి సూత్రాలు పాటించాలి ?
4. మైత్రీబలుని త్యాగమునకు ఫలితమేమి ?
5. కపట వటుడు పార్వతితో నేమని పలికెను ?
6. కోకిలమ్మ గురించి తల్లి పడిన వేదన యెట్టిది ?

II. ఈ క్రింది ప్రశ్నలలో **ఏవేని మూడింటికి పది** పంక్తులలో జవాబులు వ్రాయుము : 3x4=12

7. వటుడు పార్వతీదేవిని ఏమని విచారించెను ?
8. శిశుపాలుడు గావించిన అపరాధాలేమిటి ?
9. ఇంద్రుని గూఢచారులేమి చేసిరి ? ఏమయ్యెను ?
10. రైతు తన పొలమును, రాజు తన రాజ్యమును రక్షించుకొను విధమేమి ?
11. తోటవంటి లోకాన్ని ఎడారిలా చేయకండి ?

[ Turn over

III. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని **మూడింటికి పది** పంక్తులలో జవాబులు వ్రాయుము : 3x4=12

12. పాలసముద్రమును కవి ఎట్లు వర్ణించెను ?

13. రాజునకు ధనముతో బాటు ఉండవలసినవేవి ?

14. 'కోకిలమ్మ పెళ్లి' పాఠమున కవి ప్రకృతిని ఎట్లు వర్ణించెను ?

15. హంసునితో కృష్ణుడేమని పలికెను ?

16. పార్వతీదేవి తపస్సు చేసిన విధమెట్టిది ?

IV. ఈ క్రింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి ఇరువది** పంక్తులలో జవాబును వ్రాయుము : 1x8=8

17. పాల సముద్రము యొక్క గొప్పతనమును వివరింపుము.

18. శిశుపాలుని జన్మవృత్తాంతమును వ్రాయుము.

19. యమునాచార్యప్రభు రాజనీతిని తెలుపుము.

V. ఈ క్రింది పద్యపాదములను చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులను వ్రాయుము : 4x1=4

20. తల్లులు లేని వారలకు దల్లియు దానియి ప్రోపు సేయుచుం,
బిల్లలు లేని వారలకు బిల్లడు దానయి ముద్దు గూర్చుచుం,
గాళ్ళయి కుంటివారలకు గళ్ళయి గ్రుడ్డులకున్ సతంబు వ
ర్తిల్లెను రాజచంద్రుడు మదీయు డటంచు దలంప నెల్లరున్.

(అ) పిల్లలు-లేనివారలకు రాజు ఎట్టి వాడని కవి చెప్పెను ?

(ఆ) కుంటి, గ్రుడ్డివాళ్ళకు రాజెట్టివాడని కవి చెప్పెను ?

(ఇ) రాజు ఎట్టివారికి తల్లియని కవి పై పద్యమున చెప్పినాడు ?

(ఈ) ప్రోపు పదము యొక్క అర్థమును వ్రాయుము.

లేదా

21. వరములు శరములు హరుచే
దిరముగ హంసుండు వడయు దినమునగాదే
ధర నవతరించె లక్ష్మీ
శ్వరుడు జగన్నాథు డపుడు వార్ధియుండై.

(అ) ఈ పద్యము ఏ సందర్భమున చెప్పబడెను ?

(ఆ) ఈ పద్యమును రచించిన కవి ఎవరు ?

(ఇ) రచయిత కాలమేది ?

(ఈ) రచయితకు గల బిరుదములేవి ?

VI. 22. ఈ క్రింది పద్యమును పాదభంగము లేని విధముగా వ్రాసి, ఆ పద్యమునకు భావమును వ్రాయుము : 1x6=6

శిలనిద్రించిన ................ దుస్సాధమొండున్నదా !

23. ఈ క్రింది పద్యభాగము లందలి ఖాళీలను పూరింపుము : 1x4=4

కన్నొకటి నిద్రవోఁ ...............
....................భూరుహాగ్రంబు మీది
యచ్చ భల్లంబుగతి ..................
.................. రులపై దృష్టివలయు.

VII. 24. ఈ క్రింది వానిలో **ఏ రెండింటికైనా** విగ్రహ వాక్యములు వ్రాసి, సమాసము పేరును తెలుపుము : 2x2=4

(అ) అష్టదిగ్గజములు (ఆ) కులగోత్రములు

(ఇ) దేశవైశాల్యము (ఈ) చతుర్ముఖుడు

(ఉ) దివ్య దృష్టి (ఊ) అచేతనుడు

25. ఈ క్రింది వానిలో **ఏవేని మూడింటికి** వ్యాకరణాంశములు గుర్తించి వ్రాయుము : 3x2=6

(అ) శివుడు ప్రత్యక్ష మయ్యెను.

(వాచకమును వ్రాయుము)

(ఆ) ధర్మమును రక్షించు గొప్పదనము ధర్మమునకు కలదు.

(భాషాభాగము వ్రాయుము)

(ఇ) పార్వతి తపస్సు చెయ్యడానికి అనుమతి తీసుకున్నది.

(కాలమును తెలుపుము)

(ఈ) రాయలు చెరువులు, కాలవలు తవ్వించిరి.

(వచనమును తెలుపుము)

(ఉ) శ్రీకృష్ణుడు శిశుపాలుని యొక్క నూరు తప్పులను క్షమించెను.

(ఏ విభక్తి ప్రత్యయమో తెలుపునది)

26. ఈ క్రింది వానిలో **ఏవేని రెండింటికి** వ్యాకరణ కార్యములను వ్రాయుము : 2x2=4

(అ) ధన్యాత్ముడు (ఆ) చంద్రోదయము

(ఇ) అత్యధికము (ఈ) భువనైక

(ఉ) ఎవ్వాడు (ఊ) లవణాబ్ధి

27. ఉదాహరణతో వివరింపుము : 1x4=4

ఉపమాలంకారము

**లేదా**

అతిశయోక్తి అలంకారము

28. క్రింది పద్యపాదమును గణవిభజన చేసి, ఏ పద్యపాదమో వివరింపుము : 1x4=4

అజినాషాఢధరుండు ప్రౌఢతర భాషాతిప్రగల్భుండు నీ.

**లేదా**

చంపకమాల లేదా తేటగీతి పద్య లక్షణములను వివరింపుము.

**VIII.** జత పరచుము : **4x1=4**

| | | | |
|---|---|---|---|
| **29.** | 15 వ శతాబ్దము | – | నన్నయ |
| **30.** | పార్వతీదేవి తపస్సు | – | ఎఱ్ఱన |
| **31.** | 11 వ శతాబ్దము | – | శ్రీకృష్ణదేవరాయలు |
| **32.** | క్షీరాబ్ధి వర్ణనము | – | శ్రీనాథుడు |
| | | | నాచన సోమనాథుడు |

**IX.** సరియైన జవాబును గుర్తించి వ్రాయుము. **16x1=16**

**33.** ఏకశిలా రథము గల స్థానము :

(అ) అమరావతి (ఆ) హంపీ (ఇ) లేపాక్షి

**34.** మైత్రీబలుని రాజ్యము వైభవమునందు పోల్చదగిన నగరము :

(అ) అవంతి (ఆ) కాంచి (ఇ) అమరావతి

**35.** సాత్యతి కృష్ణునికి ఏమగును ?

(అ) మేనకోడలు (ఆ) మేనత్త (ఇ) అక్క

**36.** హంసుని తండ్రి తలపెట్టిన యజ్ఞము పేరు :

(అ) వైష్ణవ యాగము

(ఆ) ఛండీయాగము

(ఇ) రాజసూయ యాగము

**37.** నదులు కలియుచోటు :

(అ) సముద్రము (ఆ) ఏరు (ఇ) చెఱువు

**38.** కోకిలమ్మ కూడబెట్టిన పలుకులు :

(అ) తమిళ పలుకులు (ఆ) హిందీ పలుకులు (ఇ) తెనుగు పలుకులు

**39.** దశావతారములో మొదటి అవతారము :

(అ) కూర్మము (ఆ) మత్స్యము (ఇ) వరాహము

40. కవితా సాధమునకు కవి పెట్టిన పేరు :

(అ) పుష్పక విమానం (ఆ) పుష్పక వాహనం (ఇ) పుష్పకం

41. రాజు గౌరవింప వలసినవాడు :

(అ) దొంగ (ఆ) శత్రువు (ఇ) దూత

42. కపట వటువు పార్వతిని కోరినది :

(అ) తపస్సు మానమని (ఆ) వివాహమాడమని (ఇ) ఆహార మిమ్మని

43. శ్రీకృష్ణదేవరాయలు రచించిన గ్రంథం :

(అ) మనుచరిత్ర (ఆ) వసుచరిత్ర (ఇ) ఆముక్తమాల్యద

44. తుంగభద్రను గుణభద్రా యని పొగడిన కవి :

(అ) అల్లసాని పెద్దన (ఆ) పింగళి సూరన (ఇ) తెనాలి రామకృష్ణుడు

45. అడవి చిన్నబోవుటకు కారణమైనది :

(అ) చిలుక (ఆ) కోకిల (ఇ) పిచ్చుక

46. మైత్రీబలుని బ్రతికించినది :

(అ) కపట మునులు (ఆ) ధర్మదేవత (ఇ) ఇంద్రుడు

47. ప్రబంధ పరమేశ్వరుడని బిరుదు గల కవి :

(అ) నన్నయ (ఆ) ఎఱ్ఱన (ఇ) తిక్కన

48. తోటలోని పూవులన్నీ పోట్లాడు కొనినప్పుడు ఏర్పడు పరిస్థితి :

(అ) నాట్యరంగం (ఆ) కళారంగం (ఇ) యుద్ధరంగం

X. లోపించిన పద్య పాదములను పూరింపుము : 2x2=4

49. " ముని ప్రముచ్చుల మాటలు విని

______________________

లిన ధర్మంబును మొదలు చె

______________________

50. దీని నొరులు చంపగా నోప రెవ్వరు.

______________________

• మిగిలియున్న బాహుయుగళంబుఁ గన్నును,

______________________

-o0o-